సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
అదిలాబాద్ - మంచిర్యాల
సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్
ఆదివారం 16 ఫిబ్రవరి
ఆదివారం 16 ఫిబ్రవరి



10వ తరగతిలో 100 శాతం

# ఉత్తీర్ణత సాధించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్ , సూర్య మేజర్ న్యూస్**

10వ తరగతిలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, విద్యార్థుల తల్లితండ్రులు ఆ దిశగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా విద్య శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకమని, ఆ దిశగా సహకరించాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలలో చదివే విద్యార్థులతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రతిరోజు ఇంటి నుండి వస్తుంటారని, తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థుల జీవితాలలో 10వ తరగతి చాలా ముఖ్యమని అన్నారు. వచ్చే 10వ తరగతి వార్షిక పరీక్షలకు ఇంకా 30 రోజుల సమయం మాత్రమే ఉందని, విద్యార్థులు ఇంటి వద్ద కూడా పరీక్షలకు సన్నద్ధమయ్యే విధంగా చూడాలని తెలిపారు. ఇంట్లో టెలివిజన్, మొబైల్ వాడకం తగ్గించాలని, పరీక్షల సమయాలలో బయటకు తీసుకువెళ్లడం తగ్గించాలని, విద్యార్థులకు వ్యవసాయ పనులు, ఇతర పనులు అప్పగించడం చేయకూడదని తెలిపారు. విద్యార్థుల పురోగతిపై తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో మాట్లాడి తెలుసుకోవాలని, ప్రభుత్వం తరుపున జిల్లా యంత్రాంగం ప్రతి పాఠశాలలో విద్యారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, అల్పాహారం, అదనపు తరగతులు నిర్వహించాలని, సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులపై తల్లిదండ్రులు ఒత్తిడి తీసుకురాకూడదని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షా ఫలితాలలో జిల్లాని ముందు స్థానంలో నిలిపేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గమ్మానియల్, జిల్లా గిరిజనాభివద్ధి శాఖ అధికారి రమాదేవి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో నేర్చుకున్న అంశాలను

# నిబంధనలకు లోబడి అనుసరించాలి

**- శిక్షణలో నేర్చుకున్న అంశాలను తూ.డా. తప్పకుండా పాటించాలి**

**- ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా విధులు నిర్వహించాలి**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



2లో

ఇచ్చిన హామీల అమలులో

# కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్**

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్:**




రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్ అన్నారు. శనివారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ పార్టీ తనను పార్టీ నుంచి సస్పెండ్ చేసిందన్నారు. (మిగితా 2లో )

# ఎమ్మెల్సీ పోలింగ్ విధులు పకడ్బందీగా నిర్వహించాలి

**- పీఓలు, ఏపీఓల శిక్షణ తరగతుల్లో పలు సూచనలు సలహాలు - జిల్లా పాలనాధికారి రాజర్షి షా**



**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్**

భారత ఎన్నికల సంఘం మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల,ఉపాధ్యాయ నియోజక వర్గ శాసన మండలి ఎన్నికల సందర్భంగా పోలింగ్ సిబ్బందికి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన మొదటి విడత శిక్షణా తరగతులలో జిల్లా పాలనాధికారి పాల్గొని మాట్లాడుతూ నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27 న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియ పై పూర్తి అవగాహన కలిగి,పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని ఆన్నారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు 220 మంది, జోనల్ ఆఫీసర్లు 9 మందిని కేటాయించడం జరిగిందనీ ఆన్నారు. శిక్షణ తరగతులను శ్రద్ధగావిని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన చేసుకోవాలనీ ఇదివరకు నిర్వహించిన ఎన్నికల మాదిరిగానే ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆన్నారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్‌లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. ( మిగితా2లో)

గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను

# ఘనంగా నిర్వహించాలి

**- సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని క్యాతన్పల్లి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. శనివారం క్యాతన్పల్లిలోని గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరలో ఎ.పి.ఓ. పి.వి.టి.జి. మనోహర్, ఎ.టి.డి.ఓ. పురుషోత్తం, నాయక్ పోడ్ సంఘం ప్రతినిధులతో కలిసి పాల్గొని కాలభైరవ స్వామి, మైసమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. జాతరలో పారిశుద్ధ్యం, భక్తులకు త్రాగునీరు ఇతర సౌకర్యాలు కల్పించాలని, గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు భోజన ఏర్పాట్లు చేయాలని, వైద్య -ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి అత్యవసర వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆదివాసీ సంఘాల నాయకులు, జాతర కమిటీ ప్రతినిధులు అధికార యంత్రాంగానికి సహకరిస్తూ జాతర ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగే విధంగా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో

# విద్యాబోధన చేయాలి

**- సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**

2లో



సూర్య

ఆదివారం 16 ఫిబ్రవరి 2025

### ఎమ్మెల్సీ పోలింగ్ విధులు

## పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**మొదటి పేజీ తరువాయి...**

పోలింగ్‌కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26 వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు.పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్‌లో పొందుపర్చబడిన మెటీరియల్ మొత్తం ఉందా , లేదా అన్నది జాగ్రత్తగా చూసుకోవాలని , పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల నియమ నిబంధనలను పాటిస్తూ,బాధ్యతాయుతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని




అన్నారు.పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఉండాలని , డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్‌లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదేనని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్ లో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు,ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన



జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్లు రాజేశ్వర్, జగన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. రెండవ విడత శిక్షణా తరగతులు ఈ నెల 21వ తేదిన నిర్వహించడం జరుగుతుందని,ఈ శిక్షణలో పూర్తిగా అవగాహన చేసుకోవాలనీ తెలిపారు. శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్,తహసిల్దార్ శ్రీనివాస్, ఏఓ. రామిరెడ్డి , సూపరెన్డెంట్ పంచపూల, ఆయా శాఖలకు సంబంధించి రెవెన్యు, వ్యవసాయం, ఇరిగేషన్ పీ.ఓలు, ఏ.పీ.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

**సారంగాపూర్, ఫిబ్రవరి 15,సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలంలోని చించోలి(బి) ఎక్స్ రోడ్డువద్ద ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ పట్టణంలోని భాగ్యనగర్ కి చెందిన ముప్కాల రాకేష్ రెడ్డి గతంలో వైన్స్ షాప్స్ లో ధాబా పనిచేస్తూ ఉండే వాడనీ కొన్ని రోజుల నుండి పని మానేసి మధ్యంనికి అలవాటు పడి జల్సాలకు డబ్బుల కోసం దొంగతనాలు చేయాలని నిర్ణయించుకొని 3 నెలల క్రితం నిర్మల్ టౌన్ పరిధిలో దొంగతనాలు చేసి జైలు కి వెళ్లి తిరిగి వచ్చిడని అయినా అతని బుద్ధి మారకుండా బైక్ చోరీలకు పాల్పడుతున్నాడనీ .ఈ నెల 12 తేదీన సారంగాపూర్ మండల్ జామ్ గ్రామంలో సిబి షెయిన్ బైక్ దొంగతనం చేయగా, కేసు నమోదు చేసి పోలీస్ లు దర్యాప్తు చేపట్టాగా శనివారం నిందితుడు ముప్కాల రాకేష్ రెడ్డి చించొలి ఎక్స్ రోడ్డు వద్ద బైక్‌తో సహా పట్టు బడ్డాడు.అనంతరం నిందితుడిని విచారించగా, అతడు నిజామాబాదు ముప్కాల్ మండలంలో, నిర్మల్ వెంకటాపూర్ లో కూడా 2 బైక్ లు చోరీ చేసినట్టు ఒప్పుకున్నాడు. 2 రోజుల క్రితం నిర్మల్ టౌన్ లో ఒక బైక్ మెకానిక్ షాప్ తాళాలు పగలగొట్టి అందులో గల బ్యాటరీ సామాను దొంగలించినట్టు తెలిసింది.నిందితుడిని అరెస్ట్ చేసి రూ.లక్ష 45 వేల విలువగల 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని జైలు తరలించినట్లు సీఐ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్, పోలీస్ కానిస్టేబుల్స్ ఆకాష్, లింగరం, వినీల్ రెడ్డి లు పాల్గొన్నారు.






### విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో

## విద్యాబోధన చేయాలి

### - సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**జైనూర్ ఫిబ్రవరి 15 సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సమగ్ర



గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. శనివారం జిల్లాలోని జైనూర్ మండలం పానపాటర్ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిసరాలు, విద్యార్థులకు నిర్వహించిన స్లిప్ టెస్టుల జవాబు పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, ప్రభుత్వం చే నియమించబడిన నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా పాఠ్యాంశాల బోధన జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పదివ తరగతి విద్యార్థులకు నిర్వహించిన గణిత సబ్జెక్టు స్లిప్ టెస్టులో విద్యార్థుల కాఫీయింగ్ జరిగిందని నిర్ధారించి ఈ విషయమై ఆరా తీయగా స్లిప్ టెస్ట్ కు సంబంధించి ఒకరోజు ముందు నిర్వహించవలసిన సూపర్ విజన్ తరగతి నిర్వహించలేదని, విద్యార్థులచే పరీక్షలకు సంబంధించిన పాఠ్యాంశాల రివిజన్ కూడా చేయించలేదని తెలిసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో పాఠ్యాంశాలకు సంబంధించి ఒక ప్రశ్నను బోధించాలని గణిత ఉపాధ్యాయుడికి సూచించగా సరిగ్గా విద్యార్థులకు వివరించలేకపోయాడని, తద్వారా సంబంధిత గణిత ఉపాధ్యాయుడి పై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం, విద్యారంగ అభివృద్ధి కొరకు అనేక చర్యలు చేపడుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### శిక్షణలో నేర్చుకున్న అంశాలను

## నిబంధనలకు లోబడి అనుసరించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బందికి అందిస్తున్న శిక్షణ ముఖ్యమైదని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి అనుసరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత



జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా అధికారులకు అందిస్తున్న శిక్షణలో నేర్చుకున్న అంశాలను తూ.డా. తప్పకుండా పాటించి ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ ఒక రోజు ముందు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని తెలిపారు. జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రానికి 300 మీటర్ల వ్యాసార్ధం పరిధిలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించి ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు ఉండకూడదని తెలిపారు. పోలింగ్ సమయంలో వ్యాలెట్ బ్యాక్సో ఉన్న స్లిప్పులు, రిజిస్టర్లో నమోదు చేసిన వివరాలలో ఎలాంటి బేధాలు ఉండకూడదని, ఓటర్లు, రిజిస్టర్లు, సంతకాలు, పరికరాల ఇతర అన్ని అంశాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ సమయంలో ఓటర్ల గోప్యతకు ప్రాముఖ్యత ఇవ్వాలని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికలలో పోలింగ్ శాతం పెంపొందించాలని, ఎన్నికల ప్రక్రియపై పి.ఓలు, ఎ.పి.ఓ.లకు మాన్యువల్ అందించడం జరుగుతుందని, ఈ మాన్యువల్ ప్రకారంగా ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గం?ల వరకు జరుగునున్న పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సును పోలింగ్ కేంద్రం నుండి స్ట్రాంగ్ రూమ్కు, అక్కడి నుండి కరీంనగర్కు తరలి(చేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలవుతున్న సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, ఎన్నికల పర్యవేక్షకులు కె.వై.ప్రసాద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్

**మొదటి పేజీ తరువాయి...**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటింటా చేసిన సర్వేలో 3.54 కోట్ల జనాభా ఉన్నారని పాత జనాభా లెక్కలను చూపుతూ పెరిగిన జనాభా 4.20 కోట్ల చూపకుండా దాదాపు 66లక్షల మంది ప్రజలను భౌతికంగా కాంగ్రెస్ ప్రభుత్వం చంపివేసిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 26 నెలలు గడుస్తున్నా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంలో, యూనివర్సిటీల్లో నెలకొన్న ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడంలో విఫలమయ్యారన్నారు. కరీంనగర్ పట్టబద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ గా పోటీచేస్తున్న తనకు మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన గ్రాడ్యుయేట్లు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు తనకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్పర్యటనలో రాష్ట్రానికి 1.79 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. చాక్లెట్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని డీపీఆర్ ను ప్రజలకు బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### నాల ఆక్రమణలపై
## చర్యలు చేపట్టాలని వినతి

**మందమర్రి,ఫిబ్రవరి15,సూర్య మేజర్ న్యూస్.**



మందమర్రి మార్కెట్ ప్రాంతంలోని రోడ్లు, నాలలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వ్యాపారస్తులపై చర్యలు చేపట్టి, నూతనంగా కాలువలు నిర్మించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగుకు బహుజన సమాజ్ పార్టీ చెన్నూరు నియోజకవర్గం అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్ వినతి పత్రాన్ని అందజేశారు. శనివారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో విలేకరులతో రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మార్కెట్ ప్రాంతంలోని వ్యాపారస్తులు కొందరు రోడ్లు కాలువలను ఖాళీ స్థలాలను ఆక్రమిస్తూ బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారని, మున్సిపల్ చట్టాలంటే వీరికి లెక్క లేదని ఆయన మండిపడ్డారు. నిబంధనలు అతిక్రమించిన వ్యాపారస్తులపై చర్యలు తీసుకొని ఆక్రమణలు తొలగించాలని కోరారు. పట్టణంలోని మార్కెట్ లోని రామకృష్ణ మెడికల్ షాప్ నుండి అజయ్ క్లాత్ స్టోర్ వరకు వర్షపు, అలాగే మార్కెట్ ప్రాంతంలోని నీరు పోకుండా పాత కాలువలపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించి నూతనంగా కాలువను పునర్నిర్మాణం చేపట్టాలని, అలాగే స్టేట్ బ్యాంక్ ముందు గల ఖాళీ స్థలంలో ప్రజల సౌకర్యార్థం గ్రంథాలయం నిర్మించాలనీ, కూరగాయల మార్కెట్ లో రోడ్డును వెడల్పు చేసి రద్దీని నివారించాలని, గంప శంకరయ్య, జి మార్ట్, రాజయోగి షాపింగ్ మాల్ ప్రక్కన ప్రజల సౌకర్యార్థం విశాలమైన రోడ్డు ఉండేదని, దారిని మూసివేసి ఆక్రమంగా బహుళ అంతస్తులు నిర్మాణాలు చేపట్టారని వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల శంకర్, ఎండి మతిన్ ఖాన్, రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

**జన్నారం, ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలో మహావీర్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను శనివారం బంజారా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. జువ్విగుడలో గల శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయం నుంచి అంగడి బజార్ లో గల జెండా వద్దకు ర్యాలీగా తరలివచ్చారు. స్త్రీలు, పురుషులు నృత్యాలు చేస్తూ ఆడి పాడారు. ఈ సందర్భంగా పలువురు బంజారా నాయకులు మాట్లాడుతూ బంజారాల అభివృద్ధి సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు శ్రీ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. వారి బోధనలు అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆ మహనీయుడు చూపిన ఆదర్శ మార్గంలో నడుస్తూ వారి ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనమందరం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ వేడుకల్లో ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖ శ్యామ్ నాయక్, బిజెపి రాష్ట్ర నాయకులు రితీష్ రాథోడ్, అజ్మీర బద్రీ నాయక్, తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, బంజారా సంఘం మండల అధ్యక్షులు నందు నాయక్, నిర్వాహకులు బాణావత్ రాములు నాయక్, జాదవ్ సందేశ్ నాయక్, పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం సతీష్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బంజారా లు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అదేవిధంగా మండలంలోని చింతగూడ, కిష్టాపూర్ తండాలలో సైతం సంతు సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



### ఇంద్రవెల్లి మండలంలో
## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**అదిలాబాద్: (ఇంద్రవెల్లి) ఫిబ్రవరి 15 మేజర్ సూర్య న్యూస్**

బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు అనుసరించాలని జాదవ్ శేషరావ్ నాయిక్, రాథోడ్ ప్రేమ్ సింగ్ బంజారా యువసేన జిల్లా అధ్యక్షులు సంజీవ్ నాయక్, సూచించారు.శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి బొగ్ పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాలాల్ చూపిన మార్గంలో పయనించాలని పేర్కొన్నారు. ఈ నెల 24న అదిలాబాద్ జిల్లాలో నిర్వహించే సేవాలాల్ జయంతి ఉత్సవ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ మోహన్,రాథోడ్ అనిల్, జ్ఞానేశ్వర్, రాథోడ్ రవి,మంగులల్, దుద్ రాం, రవి,రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## చట్టాల పై విద్యార్థులకు అవగాహన

**పెంబి, ఫిబ్రవరి 15,సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఖానాపూర్ జడ్జి జితిన్ కుమార్ అన్నారు. శనివారం పెంబి మండలంలోని మందపెల్లి




గ్రామంలో కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయంలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి చట్టాలపై, స్త్రీల హక్కులపై అవగాహన కల్పించారు. స్త్రీలు అన్ని రంగాలలో ముందుండాలని,ఫోక్సో చట్టం సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెంబి ఎస్సై హనుమండ్లు, న్యాయవాదులు ఐదు వెంకటేష్, తులాల సురేందర్, శివ, వెంకట్ మహేంద్ర, సలీం, ఖాదిర్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదాపూర్ లో ఉచిత వైద్య శిబిరం

**సోన్, ఫిబ్రవరి 15 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని మాదాపూర్ గ్రామంలో శనివారం నిర్మల్‌లోని మనోవైద్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మనోవైద్య హాస్పిటల్ న్యూరో సైకాలజిస్ట్ డాక్టర్ బంగారు సుధీర్ గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. ఈ





సందర్భంగా డాక్టర్ బంగారు సుధీర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న తలనొప్పి, టెన్షన్స్, మానసిక ఇబ్బందులు, పిల్లల ప్రవర్తనలో మార్పులు, మద్యానికి బానిసవ్వడం, శారీరక సమస్యలు, గంజాయి, సిగరెట్, గుట్కా వివిధ రకాల వ్యాధుల పైన ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది నరేష్, కాంపౌండర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల జాబితా ను నోటీస్ బోర్డుపై ప్రచురణ

**కాసిపేట,ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో 2 వ సాధారణ ఎన్నికల సందర్భంగా ఎంపీటీసీ/ జడ్పీటిసి ఎన్నికలు పురస్కరించుకొని ఎంపీటీసీల వారిగా పోలింగ్ కేంద్రాల తుది జాబితాను నోటీస్ బోర్డుపై ప్రచురించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్, ఎంపీఓ షేక్ సజ్జర్ ఆలీ, సీనియర్ సహాయకులు లక్ష్మీ నారాయణ, తిరుపతి, పంచాయతీ కార్యదర్శులు క్రాంతి కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్టాండ్‌లో రోడ్డు భద్రత పై అవగాహన

**నిర్మల్ ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్**

ఆర్టీసీ నిర్మల్ బస్టాండ్ లో డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై డిజిటల్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు.








ముఖ్య అతిథి గా నిర్మల్ పోలీస్ ఏ.ఎస్.పి.ఉపేందర్ రెడ్డి, ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ సొలొమాన్ పాల్గొన్నారు. ఆర్ ఎం మాట్లాడుతూ మీరు బస్టాండ్ లో బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు జాగ్రత్తలు వహించాలని, బైక్ నడిపే వారు, కార్లు నడిపేవారు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, నిర్మల్ బస్టాండ్‌లో డిజిటల్ వీడియోలో ప్రసారం చేయిస్తున్నామని ప్రయాణికులు అవగాహన తెచ్చుకోవాలని ఆయన తెలిపారు.నిర్మల్ పోలీస్ ఏ.ఎస్.పి.మాట్లాడుతూ నూటికి నూరు శాతం ప్రమాదాలు మానవ తప్పిదాలే అని పేర్కొన్నారు.అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు జరుగుచున్నాయని తెలిపారు.ఎక్కువగా ప్రమాదాలు బాసర నుండి మంచిర్యాల వెళ్లే హైవే 61 లోనే జరుగుచున్నాయని, ఎదుటుగా వస్తున్న వాహనాలను గమనించకుండా ఓవర్ టేక్ చేయడం వళ్ళే ప్రమాదాలు జరుచున్నాయని అతివేగంగా వాహనాలు నడిపి కన్నవారికి గుండెకోత మిగిలించవద్దని ఏ.ఎస్.పి.ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్, అసిస్టెంట్ ఇంజనీర్ ( ఎమ్. నవీన్ కుమార్, స్టేషన్ మేనేజర్ ఏ.ఆర్.రెడ్డి,ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటు పడాలి

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్‌గా పనిచేసి పదోన్నతి పై డైరెక్టర్ ఆపరేషన్స్ గా బదిలీపై వెళ్తున్న ఎల్వి. సూర్యనారాయణ శనివారం జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఇన్చార్జ్ జనరల్ మేనేజర్ టి. శ్రీనివాస్ ఏరియాలోని అన్ని గనుల విభాగాల అధికారులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జ్ జనరల్ మేనేజర్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఏరియా నిర్దేశిత లక్ష్యాల సాధనలో తమ వంతు పాత్ర వహించి సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్)గా పదోన్నతి పై వెళ్తున్న ఎల్వి. సూర్యనారాయణ ఆదర్శప్రాయులని తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆపరేషన్ ఎల్వి. సూర్యనారాయణ మాట్లాడుతూ, సంస్థ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాటుపడాలని ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి 8 గంటలు విధులు నిర్వహించి సంస్థ నిర్దేశిత లక్ష్య సాధనకు తమ వంతు పాత్ర నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె. వెంకటేశ్వర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ. వెంకటేశ్వర రెడ్డి, ఏజెంట్లు కూర్మ. రాజేందర్, వెంకటేశ్వర్లు, డీజీఎంలు చిరంజీవులు, ఆనంద్ కుమార్, ఇన్చార్జ్ డీజీఎం పర్సనల్ రాజేశ్వర్, డీజీఎం లా శిరీష రెడ్డి, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, ఫారెస్ట్ అధికారి చంద్రమణి, ఎన్విరాన్మెంట్ అధికారి హనుమాన్ గౌడ్, డివై పిఎం దేవేందర్ రెడ్డి, గుర్తింపు సంఘం నాయకులు ముస్కే సమ్మయ్య, వీరభద్రయ్య, మోత్కూరి కొమురయ్య, జనరల్ మేనేజర్ కార్యాలయ ఫిట్ సెక్రెటరీ సందీప్ వివిధ గనుల విభాగాల అధికారులు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.



కార్మెల్ ఉన్నత పాఠశాలలో

# ఘనంగా క్రీడా వారోత్సవాలు

**మందమర్రి,ఫిబ్రవరి15,సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి పట్టణంలోని కార్మెల్ ఉన్నత పాఠశాలలో క్రీడా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు జేవిఆర్ రెక్స్ ఎస్ జే ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా పట్టణ పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగు పాల్గొని స్పోర్ట్స్ పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడలను ప్రారంభించారు. దీనికి ముందు విద్యార్థులు సిఈఆర్ క్లబ్ వద్ద క్రీడాజ్యోతిని వెలిగించి కార్మెల్ పాఠశాల వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ క్రీడల నిర్వహణ ద్వారా విద్యాసంస్థతోపాటు విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, క్రీడా ప్రతిభకు పదును పెట్టేలా వారోత్సవాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులకు క్రీడా పోటీలు ఎంతో స్ఫూర్తినిస్తాయని, అలాగే క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు. అలాగే విద్యార్థుల్లో ఐక్యత, జట్టు కృషి, ఆరోగ్యకరమైన పోటీ వంటి లక్షణాలు పెంచుకోవచ్చని వారికి నూతన ఉత్తేజాన్ని కలగజేస్తాయని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు జేవిఆర్ రెక్స్ ఎస్ జే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విజయం మీ కృషి పట్టుదలకు నిదర్శనమని, క్రీడలు మనకు విలువైన జీవిత నైపుణ్యాలు, క్రమశిక్షణ, స్థితిస్థాపకతను నేర్పుతాయని అవి మన వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవడానికి, విశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి, జీవితాంతం ఉండే స్నేహితులను పెంపొందించుకోవడానికి సహాయపడతాయని వారు అన్నారు. అనంతరం విద్యార్థులకు 400, 200, 100 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, షాట్ పుట్ క్రీడల పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం క్రీడల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఫాదర్ బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి లు కే అమర్, కే కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## జిల్లాలో గల అన్ని పోలీస్ స్టేషన్లకు నూతన సాంకేతిక కంప్యూటర్లను అందించిన నిర్మల్ జిల్లా ఎస్పీ

**నిర్మల్ ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్**


జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌కి కోర్టు డేటా, మెరుగైన సేవను అందించడానికి నూతన కంప్యూటర్లు,వెబ్ కెమెరాలు, ప్రింటర్లను పంపిణీ చేయడం జరిగింది.విపరీతంగా పెరిగిన కేసుల వల్ల కంప్యూటర్లు,టాబ్‌ల టెక్నికల్ సమస్యల వలన ఎదుర్కొంటున్న సమస్యను అదిగమించడానికి, కోర్టు కేసుల వివరాలు ఎంట్రీ చేసి త్వరితగతిన స్పందించడానికి గాను అన్నీ పోలీస్ స్టేషన్‌లో కోర్టు డ్యూటీ అధికారులకు,కోర్టు సమన్వయ అధికారులకు,ప్రాసిక్యూషన్ అధికారులకు వివరాలు అందించటం కోసం పోలీస్ స్టేషన్లలో కంప్యూటర్ల కొరత లేకుండా ఉండటం కోసం ఎస్పి చొరవతో అందించడం జరిగింది. సీనియర్ అధికారులు ,ఇన్వెస్టిగేషన్ అదికారులు కోర్టులో వివరాలు తెల్పటం కోసం ఆన్లైన్ లో వెబ్ కెమెరా సహాయపడుతుందని అవి కూడా అందించారు.ఈ సమావేశంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, అవినాష్ కుమార్,రాజేష్ మీనా , ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు,జిల్లా ముఖ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన సాయి సహస్ర

**నిర్మల్ ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్**

కొత్త చేపల మార్కెట్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వినతి పత్రం సమర్పించిన సాయి సహస్ర నూనెల 7వ స్టాండర్డ్ .కలెక్టర్ తో మాట్లాడుతూ గత సంవత్సరము నిర్మించిన కొత్త చేపల మార్కెట్ 40నుండి 50 లక్షలతో ప్రజల ప్రభుత్వ సొమ్ముతో నిర్మించడం జరిగిందని ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులోకి రాలేదని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పాత చేపల మార్కెట్ దగ్గర ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాలను ఇబ్బందులను వివరించడం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే సమస్యని పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది..




## డీఎస్సీ 2008 అభ్యర్థులకుధృవపత్రాలపరిశీలన,కౌన్సిలింగ్

**నిర్మల్ ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్.**

పాఠశాల విద్యాశాఖ సంచాలకుల ఆదేశాల మేరకు డీఎస్సీ 2008 అభ్యర్థులకు నిర్మల్ జిల్లాలో ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమం మరియు కౌన్సిలింగ్ సజావుగా నిర్వహించడం జరిగిందని జిల్లా విద్యా శాఖాధీకారి పి. రామారావు తెలిపారు.నిర్మల్ జిల్లాకు మొత్తం 20 మంది అభ్యర్థులు ఎంపిక కాగా,ఈ రోజు నిర్వహించిన ధ్రువపత్రాల పరిశీలనకు మొత్తం 17 మంది హాజరు అయ్యారు. ఇద్దరు గైర్హాజరు కాగా , ఒకరు నాట్ విల్లింగ్ ఇచ్చారని ఆయన తెలిపారు. మొత్తం 17 మంది అభ్యర్థుల ధృవపత్రాలను గెజిటెడ్ అధికారుల ద్వారా పరిశీలింప చేయడం జరిగిందని, కలెక్టర్ అనుమతి మేరకు ఖాళీలను చూపి, కౌన్సిలింగ్ కూడా నిర్వహించి, ఈ రోజే వారికి అపాయింట్మెంట్ ఆర్డర్ కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. డియస్సి 2008 అభ్యర్థులను కాంట్రాక్టు పద్ధతిలో, నిర్దిష్ట వేతనం 31040/- తో ఈ సంవత్సరానికి తీసుకోవడం జరుగుతుందని, వారు సంవత్సర కాలానికి అగ్రిమెంట్ బాండ్ కూడా ఇవ్వవలసి ఉంటుందని, ప్రతీ సం. ఇలాగే బాండ్ తీసుకుని,కాంట్రాక్ట్ పద్దతిలో వారిని కొనసాగించడం జరుగుతుందని ఆయన తెలిపారు.అభ్యర్థులకు 1:1 పద్ధతిలో చూయించిన ఖాళీల నుండి వారు,వారికి నచ్చిన ప్లేస్‌ను ఎంపిక చేసుకోవలసి ఉంటుందని ఆయన తెలిపారు. వెంటనే వారికి నియామక పత్రాలు కూడా ఈరోజు అందించడం జరుగుతుందని, వారు రేపు ఆయా పాఠశాలలో విధులలో చేరవలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సూపరింటెండెంట్‌లు వెంకటరమణ, శ్రావణి, విద్యాశాఖ సమన్వయకర్తలు రాజేశ్వర్,ప్రవీణ్,నర్సయ్య,పరిశీలన అధికారులు శేఖ్ ఉస్సేన్, విజయకుమార్,అభ్యర్థులు పాల్గొన్నారు.





Application

Date:15/02/2025

To
The collector,
Nirmal District,
Date: 03/02/2025

Sub: Fish market issue.

Respected madam,

I am Sai Sahasra Nunela. Studing in 7th standard. There is a issue in old fish market. People has suffering with traffic, accident, smells etc..... The fish wasteges are comming upon to the road that's why the vehicles cannot go. In last year new fish market has constructed with government and people money with 40 to 50 lakhs of money. There is no use from last year to today. Please you can visit it immediately madam and make it available to the public.

Thanking you.

Yours truely
Nunela. Sai Sahasra
class :-> 7th olympaid,
cell no: 7396046820.

## ఈ నెల 17న ఆయుర్వేద వైద్య శిబిరం

**మందమర్రి, ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఈ నెల 17 వ తారీఖున ఏరియాలోని సిఈఆర్ క్లబ్‌లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సింగరేణి యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది.కీళు ,మోకాళ్ల నొప్పులు,బిపి,షుగర్,పక్షవాతం,అజీర్ణం,మలబద్ధకం,అస్తమా, స్త్రీ సంబంధిత,దీర్ఘకాలిక వ్యాధులకు సోమవారం ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు సిఈఆర్ క్లబ్‌లో మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్ వైద్యులు విశ్వనాథ మహర్షి సౌజన్యంతో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఈ వైద్య శిబిరానికి ఇంతకు ముందు హాజరైన వారు, కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరూ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి యజమాన్యం కోరింది.

దివ్యాంగులకు సహాయ ఉపకరణాల

## పంపిణీ కొరకు ప్రత్యేక శిబిరాలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేసేందుకు జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ, అలింకో సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జైపూర్, నస్పూర్, మంచిర్యాల, హాజీపూర్ మండలాల వారికి ఈ నెల 17వ తేదీన మంచిర్యాల పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి, భీమారం మండలాల వారికి ఈ నెల 13వ తేదీన చెన్నూర్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, నెన్నెల, భీమిని, కన్నెపల్లి, మందమర్రి రూరల్ / అర్బన్ ప్రాంతాల వారికి ఈ నెల 19వ తేదీన బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ సమీపంలో గల సింగరేణి కళావేదిక, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల వారికి ఈ నెల 20వ తేదీన లక్షెట్టిపేట మండల కేంద్రంలోని రైతు వేదిక (వ్యవసాయ మార్కెట్ యార్డు)లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శారీరక దివ్యాంగులకు బ్యాటరీ అపరేటెడ్ ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్ చైర్, చంక కర్రలు, చేతి కర్రలు, బదిరులకు (మూగ, చెవిటి) శ్రవణ యంత్రాలు, అంధులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు, చేతి కర్రలు, మానసిక దివ్యాంగులకు ప్రత్యేక కిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్ పొందేందుకు 80 శాతం వైకల్యం, ఇతర సహాయ ఉపకరణాలకు 40 శాతం / ఆపైన తప్పనిసరిగా ఉండాలని, యు.డి.బి.డి. కార్డు/ కార్డు నమోదు రశీదు నకలు ప్రతి, సదరం వైద్య ధృవపత్రము / జిల్లా మెడికల్ బోర్డు / అప్పిలేట్ మెడికల్ బోర్డు జారీ చేసిన వైద్య ధృవీకరణ పత్రము నకలు ప్రతి, ఆధార్ కార్డు, కార్డు నకలు ప్రతి. సంబంధిత తహశిల్దారిచే పొందిన ఆదాయ ధృవపత్రము (గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల 50 వేల రూపాయలకు మించి ఉండరాదు), దరఖాస్తుదారుని వయస్సు 16 సం?ల కంటే తక్కువ ఉండకూడదని, ఒక్కొక్క దరఖాస్తుకు 2 చొప్పున వైకల్యం కనపడే విధంగా ఉన్న ఫొటోలు జత చేయాలని తెలిపారు. నిర్ణీత తేదీలలో ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్యాంప్ కు హాజరయ్యే వారు తప్పనిసరిగా సదరం ధృవపత్రంతో పాటు యు.డి.ఐ.డి. కార్డు ఉండాలని, లేని వారు ఆన్లైన్లో https://www.swavlambancard.gov.in/ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసిన రశీదు తీసుకొని రావాలని తెలిపారు. గత 3 సం.ల కాలంలో శాఖ ద్వారా ఏ రకమైన సహాయ ఉపకరణాలు పొందిన యెడల వారికి ప్రాధాన్యత కల్పించడం జరుగదని, తెలిపారు. ఇతర వివరాలకు 6300556076, 8688531109 నంబర్లలో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన

## సమావేశం విజయవంతం చేయాలి

**నిర్మల్ ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్**



పట్టబద్రుల ఆత్మీయ సమ్మేళన సమావేశం విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ రూరల్ మండలం కొండాపూర్ గ్రామంలో గల చంద్రశేఖర్ కన్వెన్షన్ హాల్ లో రేపు 16 న ఆదివారం ఉదయం 11:00 గంటలకి నిర్వహించే ఉమ్మడి మెదక్ ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గాలకు సంబంధించి నిర్వహించే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ మంత్రి ధనసరి సీతక్క, కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నరేందర్ రెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు జరిగే కార్యక్రమానికి నిర్మల్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాల పట్టభద్రులు,కాంగ్రెస్ నాయకులు హాజరుకావాలని కోరారు.

నేటి దినపత్రిక
సూర్య
ఆదివారం 16 ఫిబ్రవరి 2025



## నేటి నుంచి తలమడుగు జాతర

**తలమడుగు ఫిబ్రవరి 15 సూర్య మేజర్ న్యూస్:**

గత మూడు రోజుల నుంచి తలమడుగు అంతా జై శ్రీమన్నారాయణ నామకరణంతో హోరెత్తిపోయింది ప్రతి ఏడాది ఈ మాసంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో



గ్రామమంతా ఒక్కటై మండలానికి భక్తిని పంచె గ్రామంగా కలియుగ దైవం వెంకటేశ్వరుడి నామకరణంతో తలమడుగు గ్రామం మండలానికి ఓ వెలుగుని పంచుతోంది. ఈ ఏడాది మూడు రోజులపాటు జరిగే ఈ వార్షిక బ్రహ్మోత్సవాలు మరో మూడు రోజులు ముందుగానే దాదాపు ఆరు రోజులపాటు ఎంతో నిష్టతో భక్తిశ్రద్ధలతో వార్షిక బ్రహ్మోత్సవాలను జ ం ు వ్ ు కో వ డా ని కి నిర్ణయించారు. ప్రతి ఏటా వెంకటేశ్వరుడి బాలాజీ దీక్షలను భక్తులు తీసుకొని ఎంతో భక్తి సిద్దలతో ప్రత్యేక పూజలు చేస్తూ స్వామివారి సేవలో నిమగ్నమై పోతారు. ఈ అదవి కూడా చాలామంది బాలాజీ దీక్షలను స్వీకరించారు. శుక్రవారం నుంచి వందలాది భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయం శుక్రవారం యజ్ఞ కార్యక్రమాలతో శనివారం ధ్వజస్తంభం ప్రతిష్టాపనతో ఆదివారం ప్రత్యేక పూజలు చేస్తూ సోమవారం నుంచి ప్రతి ఏడాది జరుపుకునే మూడు రోజుల పండగ వాతావరణం నెలకొల్పారు. ఈ వార్షిక బ్రహ్మోత్సవాలో మూడు రోజులపాటు వేద పండితుల వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తూ మొదటిరోజు అంటే సోమవారం రోజు విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనము రక్త బంధనం, మృత్యుం గ్రహణము, అంకురార్పణ, దిక్షాధరణ, అగ్ని ప్రతిష్ట, గరుడ ఆవిష్కరణ, గరుడ వివాహము, బలి హారణము, సాయంత్రం విష్ణు సహస్రనామ, పారాయణము. రెండవ రోజు మంగళవారం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి అభిషేకము, లక్ష్మీనారాయణ వాహనం, నవగ్రహ వాహనం, సామూహిక కుంకుమార్చనము, సహస్ర దీపాలంకరణ, చివరి రోజు బుధవారం మహా పూర్ణహుతి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం గ్రామంలో రథయాత్ర ద్వాజవరోహణం తీర్థ గోష్టి, పండిత సన్మానం, ఏకాంతసేవ తో బ్రహ్మోత్సవాలు పూర్తవుతాయి. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి మరియు గ్రామ పురవీధులలో సాంస్కృతిక పాటలతో మహిళలు నృత్యాలు వేస్తూ స్వామి వారి రథోత్సవం జరుగును ఈ కార్యక్రమాలకు వేలాది సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుంది. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గత పది రోజుల నుంచి ఆలయానికి రంగురంగుల కాంతి లైట్లతో ఓ పండగ వాతావరణాన్ని నెలకొల్పారు అదే విధంగా వచ్చే భక్తులకు ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతోంది. బ్రహ్మోత్సవాలో భాగంగా క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు అందులో విజేతలుగా నిలిచిన వాళ్లకు మొదటి బహుమతి సంజీవ్ రెడ్డి రూ.40000, రెండో బహుమతి కాటిపెల్లి హరీష్ రెడ్డి రూ.30000, మూడో బహుమతి వన్ స్టాప్ సొల్యూషన్ అదిలాబాద్ రూ.20000, నాలుగో బహుమతి బడగరి తిరుపతి ఎల్ఐసి రూ.10000 లను విజేతలకు బహుమతులను అందజేస్తారు.

### ఘనంగా సంత్ సేవాలాల్
## మహారాజ్ జయంతి ఉత్సవాలు

**ఇచ్చోడ, ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో శనివారం బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బోథ్ నియోజకవర్గ బంజారా సంఘంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన బోథ్ నియోజకవర్గ బంజారా సంఘం అధ్యక్షులు ధారావత్ నరేందర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైనటువంటి ఇచ్చోడకు బతుకుతెరువు కోసం వచ్చినటువంటి బేల్దార్ (ఒడ్) కులానికి చెందిన చౌహన్ దేవానంద్ కిషన్ తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం ఎస్టీ (లంబాడ) పొంది ఎంపిటిసిగా గెలుపొంది ఎన్నో అక్రమాలు చేస్తూ తన కుమార్తెలను సైతం ఇచ్చోడా సర్పంచులుగా గెలిపించుకొని గత రెండు దశాబ్దాలుగా ఇచ్చోడను ఏలుతున్నారు. తప్పుడు ధ్రువీకరణం పొందినటువంటి వ్యక్తిపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని బంజారా నియోజక బంజారా సంఘం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బూత్ నియోజకవర్గ అధ్యక్షులు ధారావత్ నరేందర్, ఉపాధ్యక్షులు చౌహాన్ సాయిరాం, రాథోడ్ అజయ్, రాథోడ్ బాను సింగ్, రాథోడ్ సంతోష్, ప్రధాన కార్యదర్శి వినంత్ రావు, రాథోడ్ అనిల్, ఉప కార్యదర్శి ప్రవీణ్ రాథోడ్, విక్రమ్ ,వినోద్ కోశాధికారి ఈశ్వర్ రాథోడ్ రాథోడ్ దినేష్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 16 నుండి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గతంలో అర్హత కలిగి ఉండి దరఖాస్తు చేసుకోని అభ్యర్ధులు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 16 నుండి 28వ తేదీ వరకు మరొకసారి అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్ధుల నుండి 3 పద్ధతులలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మొదటి పద్ధతిలో టోల్ ఫ్రీ నం. 040–21111111 నంబర్లో కుటుంబ పెద్ద ఉదయం 9గం॥ నుండి సాయంత్రం 5 గం.ల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ వివరాలను పరిశీలించి ప్రాథమిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, ఒకవేళ వివరాలు లేనట్లయితే పైఅధికారులకు దరఖాస్తు పంపించడం జరుగుతుందని తెలిపారు. 2వ పద్ధతిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని, 3వ పద్ధతిలో ఆన్లైన్లో https://seeepcsurvey.cgg.gov.in వెబ్సైట్ ద్వారా సర్వే ఫారాన్ని డౌన్లోడ్ చేసుకొని, పూరించి సమీపంలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో సమర్పించవచ్చని తెలిపారు. సంబంధిత అధికారులు రోజువారిగా దరఖాస్తుల ప్రక్రియ పరిశీలించడం జరుగుతుందని, జిల్లా అదనపు కలెక్టర్ జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. మున్సిపాలిటీలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో అర్హత గల అభ్యర్ధులు దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అన్ని రంగాల్లో మహిళల ముందడుగు
### - అవనిలోనే కాదు అంతరిక్ష పరిశోధనల్లో రాణింపు
### - బెల్లంపల్లి ఏరియా జిఎం ఎం.శ్రీనివాస్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్:**

కుటుంబానికే పరిమితం కాకుండా మహిళలు నేడు అంతరిక్ష పరిశోదనల్లోనూ తమదైన ముద్ర వేస్తున్నారని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. శనివారం ఖైరిగుర ఉపరితల గని వద్ద మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ లకు పదోన్నతులు, హోదాగల ఉద్యోగాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణిలో ఉన్న పలు హోదాగల ఉద్యోగాలు, పదోన్నతుల కాల పరిమితి గురించి వివరించారు. 16 డిసిగ్నేషన్ల (హోదా ఉద్యోగాల) పై అవగాహన కల్పించారు. మహిళ బదిలీ వర్కర్లు మరియు జనరల్ మజ్దూర్లు ఎంచుకున్న డిసిగ్నేషన్ల ఉద్యోగాలకు అనుగుణంగా తగిన శిక్షణ అందించిన తర్వాత సంబంధిత ఉద్యోగాలకు పంపించడం జరుగుతుందని అన్నారు. గతంలో నిర్వహించిన కౌన్సెలింగ్ లో ఆసక్తితో దరఖాస్తు చేసుకున్న మహిళా ఉద్యోగులు ప్రస్తుతం ఎమ్విటిసి( గనుల వృత్తి శిక్షణ కేంద్రం) లో పంపు, కన్వేయర్ ఆపరేటర్ శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ఆర్టీసీ మొదలుకొని లోకో పైలట్, ఆర్మీ, ఏరోనాటికల్, అంతరిక్ష యాత్రలు , పరిశోధనలు వంటి పలు రంగాల్లో రాణిస్తున్న మహిళా ఉద్యోగుల ఉదాహరణలను వివరించారు. పలు డిసిగ్నేషన్ లలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉద్యోగులను అభినందించారు. ఆసక్తి గల ఉద్యోగుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమమలో ఎస్ ఓ టు జి ఎం కె.రాజమల్లు, పిఓ ఎం నరేందర్, డీజీఎం (ఐ ఈ డి) ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డివై పిఎం వేణు, సీనియర్ పర్సనల్ అధికారి ఎం. శ్రీనివాస్, ఏఐటీయుసి నాయకులు మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం ట్యాక్స్ వసూలు చేయాలి-డిపివో బిక్షపతి

**వాంకిడి ఫిబ్రవరి 15,సూర్య మేజర్ న్యూస్**

ఈ నెలలో అన్నీ గ్రామ పంచాయతీలలో వంద శాతం పన్ను వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జీపీల వారిగా ట్యాక్స్ వసూలు పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. అలాగే నర్సరీల నిర్వాహన, శానిటేషన్ పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీలలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించి నాటిన విత్తనాలు అన్నీ మొలకెత్తేలా కృషి చేయాలని అన్నారు. వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ప్రవీణ్ కుమార్, ఎంపివో ఖాజా అజీజుద్దిన్. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### మందమర్రిలో ఏరియాలో
## బలపడుతున్న కార్మిక సంఘం సిఐటియు
### - రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి

**మందమర్రి ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్షంగా ఉద్యమాలతో అలుపెరుగని పోరాటం చేస్తూ, కార్మికుల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకుంటూ ఏరియాలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బలపడుతుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి స్పష్టం చేశారు. ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచిన సంఘాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను స్ట్రక్చర్ సమావేశాల్లో మాట్లాడి పరిష్కరించాల్సి ఉండగా ఎన్నికల కోడ్ ఉన్నదని దాటవేస్తున్నారని, గతంలో ఎన్నికల కోడ్ లేని సమయంలో మాట్లాడి హామీలను ఎందుకు పరిష్కరించలేదని ఆయన ప్రశ్నించారు. సివిల్ కార్మికుల సిబ్బంది కొరతను తీర్చాలని, వారి డిసిగ్నేషన్కు సంబంధించిన పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళ సిబ్బందిని డిపార్ట్మెంట్లో వాడుకుంటామని యాజమాన్యం చెబుతుందని దానివలన వారి ఆక్టింగ్ ప్యానెల్ కు ఇబ్బంది రాకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా సివిల్ పిట్ సెక్రటరీ రాజ్ కుమార్, కుమార్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఫిట్టర్ కె.శ్రీనివాస్, పంపు ఆపరేటర్లు సత్తయ్య, మహేందర్, వాల్వ్ ఆపరేటర్ బి కుమారస్వామి, శంకర్, రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్, సాంబశివుడు లు యూనియన్ లో చేరగా వారికి యూనియన్ అధ్యక్షులు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు సాంబారు వెంకట స్వామి, అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, సీనియర్ నాయకులు అలవల సంజీవ్, ఆర్గనైజర్లు సంకె వెంకటేష్, డి సురేష్, కె శ్రీనివాస్, నాగరాజు సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు దూలం శ్రీనివాస్, సివిల్ కార్మికులు పాల్గొన్నారు.

## రూ.2 లక్ష 50 వేల రాతి ధ్వజస్తంభం ప్రతిష్ట.

**తలమడుగు ఫిబ్రవరి 15 సూర్య మేజర్ న్యూస్:**

తలమడుగు మండల కేంద్రంలోని ప్రతి ఏడాది శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక మహోత్సవాన్ని ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకుంటారు ఈ ఏడాది మరో మూడు రోజులు ముందుగానే స్వామివారి నామస్మరణంతో తలమడుగు అంతా మారుమోగుతుంది తలమడుగు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త కాటిపెల్లి వెంకటమ్మ వసంత్ రెడ్డి దంపతులు సొంత డబ్బులతో వెంకటేశ్వర స్వామి ఆలయ ముందర ఉండేటువంటి ధ్వజస్తంభాన్ని అక్షరాల 2 లక్షల 50 వేల విలువ గల రాతి ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేసి శుక్రవారం రోజు యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించి శనివారం రోజు వేలాదిమంది భక్తులతో ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శనం తీసుకొని అనంతరం క్రికెట్ పోటీలో భాగంగా శనివారం జరిగే లీగ్ మ్యాచ్ టాస్ ను వేసి ప్రారంభించారు. ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ చంటి, మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, ఆలయ అర్చకులు కళ్యాణ్ , రంగాచార్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి రాంరెడ్డి గ్రామస్తులు తిరుపతి రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవి, అభిరామ్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, శ్రీకాంత్, రమేష్ నాయకులు కిరణ్ కుమార్, వెంకటేష్, కేదరేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజేశ్వర్, ప్రకాష్, పోచ్చన్న, సునీత రెడ్డి, రవి కాంత్ యాదవ్, పల్లవి, రాంబాయి, వామన్, రామ్ కిషన్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మండలంలోని వివిధ గ్రామాల్లో
## సేవాలాల్ జయంతి ఉత్సవాలు

**గుడిహత్నూర్ సూర్య మేజర్ న్యూస్**

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్న అదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్.శనివారం గుడిహత్నూర్ మండల కేంద్రంలో బంజారా ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పాల్గొన్న అదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ మాట్లాడుతూ బంజారా ఆరాధ్య దైవం సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం, ఆ మహనీయుడి జయంతి సందర్భంగా గిరిజన బిడ్డలకు శుభాకాంక్షలు తెలియజేసి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారితో పాటు మండల బిజెపి అధ్యక్షులు కేంద్రే శివాజీ, బీజేవైఎం మండల అధ్యక్షులు జాదవ్ రాజేంద్రప్రసాద్, కుమార్ కేంద్రే, సంత్ సేవాలాల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు